
www.dainamicnews.com

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

నల్లగొండ | సంపుటి : 1 | సంచిక : 1 | పేజీలు : 4 | ఎడిటర్ : పరమేష్ | శనివారం 11 అక్టోబర్ 2025 | వెల : 4/-



## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై పిటిషన్లు

- కేంద్రానికి 'సుప్రీం' కీలక ఆదేశాలు..!
- పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు
- 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పిటిషన్లు

## రాష్ట్ర అభివృద్ధిలో రియల్ ఎస్టేట్‌దే

# ప్రధాన పాత్ర

- హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణ
- ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నాం
- భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయి
- అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు




హైదరాబాద్

నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళు_ుందని పేర్కొన్నారు. నరెడ్కో 15వ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తు చేశారు. మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకోవాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం - మిగతా3లో



### బీసీ రిజర్వేషన్ల పేరుతో


## బీసీలకు మోసం

- హిందూ దేవాలయాలని రేవంత్ ప్రభుత్వం కూల్చేస్తోంది..
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నాం
- జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉంది
- విశ్వనగరం పేరుతో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయి




## త్వరలో దేశవ్యాప్తంగా 'సర్'

- వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం
- స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరుగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్
- ఎన్నికల యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉందని.. దాంతో సర్‌పై దృష్టి పెట్టలేం
- వచ్చే ఏడాది అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే.



### డీజీపీ ఎదుట లొంగిపోయిన

## మావోయిస్టు లీడర్లు

- కుంకటి వెంకటయ్య, మొగిలిచర్ల వెంకట్రాజు, తోడెం గంగ లొంగిపోయినట్లు డీజీపీ వెల్లడి
- సైద్ధాంతిక విభేదాల కారణంగా పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ
- ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొగిపోయారని వెల్లడి

## గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాల్సిందే

- మాజీ మంత్రి హరీష్ రావు
- 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి గతి లేదు
- కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదు
- బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే.. కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలయాయి
- ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం



హైదరాబాద్

జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి గతి లేదని విమర్శించారు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే.. కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలయ్యాని వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు జోర్డాన్‌లో చిక్కుకున్న - మిగతా3లో

# అంతా గందరగోళం!

- స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో కాంగ్రెస్ కేడర్‌లో అయోమయం
- పార్టీ, నామినేటెడ్ పదవులు లేక ఇప్పటికే నిరాశలో నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఏ మేరకు అమలవుతాయన్న దానిపై కూడా కాంగ్రెస్ కేడర్‌కు దిశానిర్దేశం చేసేవారు కరువయ్యారనే విమర్శలు
- గ్రామాల్లో పనిచేసే కార్యకర్తలకు ఈ అవగాహన లేదు.



హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై హై కోర్టు స్టే విధించడంతో అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. ఎన్నికల నోటిఫికేషన్ కూడా వెలువ డిన నేపథ్యంలో కచ్చితంగా ఎన్నికలు జరుగుతాయని అంతా భావించగా.. ఇప్పుడు అసలు ఎప్పుడు ఎన్నికలు జరు గుతాయో, ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతాయో అర్థం కాక కింది స్థాయి కేడర్ అయోమయంలో పడిపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై దాదాపు రెండేళ్లు అవు తున్నా అటు పార్టీ పదవులు కానీ, ఇటు నామినేటెడ్ పదవు లు కానీ లేకపోవడంతో నిరాశా నిస్పృహలు నెలకొన్నా యని, ఇప్పుడు స్థానిక ఎన్నికలకు సైతం బ్రేకులు పడడంతో ఏం చేయాలో పాలుపోని స్థితి ఏర్పడిందని పార్టీ శ్రేణులు వాపోతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఏ మేరకు అమలవుతాయన్న దానిపై కూడా కాంగ్రెస్ కేడర్‌కు దిశానిర్దేశం చేసేవారు కరువయ్యారనే విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న - మిగతా2లో




# గురుకులాల్లో అత్యవసర ఖర్చులకు రూ.60 కోట్లు!

- సీఎం సహాయనిధి నుంచి కేటాయింపు
- బడ్జెట్ కేటాయింపులకు ఇవి అదనం
- భవనాలు, టాయిలెట్ల మరమ్మతులు, ఇతర చిన్న సమస్యల పరిష్కారానికి వినియోగం

హైదరాబాద్

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పన కోసం అత్యవసర ఖర్చుల కింద ప్రభుత్వం కొంత నిధిని అందించింది. ఎస్సీ, బీసీ గురుకులాలకు రూ.20 కోట్ల చొప్పున, ఎస్టీ, మైనార్టీ గురుకులాలకు రూ.10 కోట్ల చొప్పున.. మొత్తం రూ.60 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి కేటాయించింది. 2025-26 బడ్జెట్‌లో చేసిన కేటాయింపులకు ఈ నిధులు అదనం కావడం గమనార్హం. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కలిపి 851 గురుకుల పాఠశాలలు, కాలేజీలు ఉండగా వాటిలో 4,89,916 మంది, 86 డిగ్రీ కా లేజీల్లో 68,500 మంది చదువుతున్నారు. పలుచోట్ల గురుకుల భవనాల్లో చిన్న చిన్న సమస్యలు తలెత్తుతుండటం, - మిగతా2లో

## ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు సమాచార హక్కు కీలకం

ప్రతి పౌరుడు తన హక్కును వినియోగించుకోవాలి: డీఐఈఓ భాను నాయక్



**డైనమిక్,నేరేడుచర్ల, అక్టోబర్ 10** ప్రజాస్వామ్య దేశంలో పారదర్శకత, జవాబుదారితనం నెలకొనాలంటే ప్రతి పౌరుడు సమాచార హక్కును వినియోగించుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి (డీఐఈఓ) భాను నాయక్ పిలుపునిచ్చారు.సమాచార హక్కు చట్టం%-%2005 వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న డీఐఈఓ భాను నాయక్ మాట్లాడుతూ, ప్రజలందరికీ తమకు కావలసిన ప్రభుత్వ సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉందని చెప్పారు.

**సమాచార హక్కు చట్టం %-% ప్రజలకు శక్తివంతమైన ఆయుధం**

భాను నాయక్ మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ఒక ఆయుధం వంటిది. దానిని సక్రమంగా ఉపయోగిస్తే ఏ విషయమైనా సాధించవచ్చు" అని పేర్కొన్నారు. యువత ఈ చట్టంపై అవగాహన పెంపొందించుకుని, సమాజంలో పారదర్శకతకు తోడ్పడాలని సూచించారు.ప్రభుత్వ శాఖలు, సంస్థలు, విద్యాసంస్థల నుంచి అవసరమైన సమాచారం కోసం సాధారణ దరఖాస్తు ద్వారా వివరాలు పొందవచ్చని వివరించారు. విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా సమాజంలో చైతన్యం పెరుగుతుందని సూచించారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలి**

ఇంటర్మీడియట్ స్థాయిలో ఎఫ్ఆర్ఎస్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, నరసింహారావు, శ్రీనివాసులు, నరసింహ చారి, నరేందర్, గణేష్, ప్రసాద్, సునీత, అంజయ్య, వీరు, వెన్నెల, లైబ్రరీయన్ జానకిరామ్ రెడ్డి, ఆఫీస్ స్టాఫ్ బి. అన్వేష్, సుశాంత్ కుమార్, దుర్గయ్య, మముద్ బేగం, శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు,నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**డైనమిక్,నల్లగొండ బ్యూరో, అక్టోబర్10** విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు, నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్ బీసీ కాలనీలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనకి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు సరిపోయినన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, లేనట్లయితే కఠిన చర్యలుతీసుకుంటామని ,భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవోలు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిఖంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా సౌకర్యాలు లోపించినట్లయితే తక్షణమే సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు ఉన్నారు.

## సిరికొండలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** భారతీయ జనతా పార్టీ మోతే మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సిరికొండ గ్రామంలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

చల్ల శ్రీలతరెడ్డి ప్రధాన అతిథి

ఈ సమావేశానికి బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ప్రధాన అతిథిగా హాజరై, సిరికొండ గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**బీజేపీ ప్రజా ఉద్యమం ం చల్ల శ్రీలతరెడ్డి**

ఈ సందర్భంగా మాట్లాడిన చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, ఇది ప్రజా ఉద్యమమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సమగ్రత, ప్రజా సంక్షేమ దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రతి పేదవాడి ఇంటిలో వెలుగు, ప్రతి యువకుడికి అవకాశాల కల్పన ం బీజేపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

**ప్రజా నమ్మకాన్ని గెలుచుకుందాం**

సూర్యాపేట జిల్లాలో అభివృద్ధిని వేగవంతం చేయడానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువతకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేయడం ద్వారా ప్రజా నమ్మకాన్ని గెలుచుకోవాలన్నారు.

**కార్యకర్తలే పార్టీ బలం**

బీజేపీ సిద్ధాంతాలు ప్రజల మనసుల్లో నిలిచేలా ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. మోతే మండలంలో బీజేపీ బలోపేతానికి ఈ చేరికలు ఒక మంచి ఆరంభమని తెలిపారు.

**పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, కనగల నారాయణ, తుక్కాని మన్మధరెడ్డి, దామిడి గోపాల్ రెడ్డి, గట్టికొప్పుల వీరారెడ్డి, సతీష్, తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెరుగు మధు, ఫణి నాయుడు, భానోతు శ్రీను నాయక్, ఉప్పల చారి, రామచంద్రయ్య, సైదా నాయక్, పృద్వి, శ్రీను నాయక్, రంగ నాయక్, మల్సూర్ నాయక్, రవి నాయక్, నాగం వెంకటేశ్వర్లు, కొడిసె వెంకన్న, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, జానయ్య గౌడ్, లింగయ్య, సత్యం, కళ్యాణ్, కృష్ణమూర్తి, నర్సింగ్ నాయక్, రాజా, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మిర్యాలగూడలో భారీగా బీసీల ధర్నా

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**డైనమిక్,మిర్యాలగూడ** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పెట్టవలసిన న్యాయపర రిజర్వేషన్లు కోర్టు స్టే విధించడం బీసీలకు జరిగిన అవమానంగా భావిస్తున్నాం బీసీలను బానిసలుగా చూస్తున్నటువంటి వారి బరథం పడతామని ఆయన హెచ్చరించారు రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు ఇకనైనా మేల్కొని మనకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి రాజకీయ జెండాలు పక్కనపెట్టి బీసీలను సంఘటితంగా పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సలహాలు బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు , చెక్క నాగేశ్వరరావు ,గాదెగొని మహేష్ గౌడ్, వినోద్,ఎర్రబెల్లి గంగాధర్, సురేష్ యాదవ్ ,రమేష్, కుకడపు సురేష్, జయరాజ్, చిరంజీవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు, మానవ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం : ఎస్ఐ రవీందర్ నాయక్



**డైనమిక్,నేరేడు చర్ల, అక్టోబర్ 10: :** ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాలని, చట్టపరమైన అవగాహన సమాజ అభివృద్ధికి కీలకమని నేరేడు చర్ల సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు.

**ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం**

శుక్రవారం నాడు జానపహాడ్ రోడ్డులో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించిన ఎస్ఐ రవీందర్ నాయక్, సమాచార హక్కు చట్టం (%=×ూాష్%), మానవ హక్కులు, పోక్సో చట్టం వంటి కీలక చట్టాలపై వివరణాత్మకంగా వివరించారు. ప్రతి పౌరుడు ఈ చట్టాల ద్వారా తమ హక్కులు తెలుసుకొని, సమాజంలో అవినీతి తగ్గించేందుకు, న్యాయం సాధించేందుకు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి**

ఆటో డ్రైవర్లు చట్టబద్ధంగా వాహనాలు నడపాలంటే డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ బుక్, పొల్యూషన్ సర్టిఫికేట్, వాహన బీమా పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్ఐ తెలిపారు."రోడ్లపై పోలీసులు కనబడితే ఆటోలను దూరంగా ఉంచకుండా, ధైర్యంగా పత్రాలు చూపించండి. మీరు చట్టబద్ధంగా వ్యవహరిస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదు," అని రవీందర్ నాయక్ స్పష్టం చేశారు.

**బీమా ప్రయాణికుల ప్రాణరక్షక కవచం**

వాహన బీమా కేవలం వాహనదారుడి రక్షణకే కాకుండా, అందులో ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలకు కూడా రక్షణగా పనిచేస్తుందని ఎస్ఐ తెలిపారు.

ఆటో డ్రైవర్లు ఈ అంశాన్ని గుర్తించి, ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.

**మానవ హక్కుల ఉల్లంఘనను అరికట్టాలి**

మానవ హక్కులు సమాజ సమతౌల్యానికి కీలకమని, ఎవరి హక్కులూ ఉల్లంఘించకుండా ఉండేలా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ రవీందర్ నాయక్ సూచించారు.

"చట్టాలు తెలుసుకుంటేనే మనం న్యాయం కోరగలం, అజ్ఞానం మనకు హాని చేస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొనడం**

ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు పాల్గొని చట్టాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలి

**:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**డైనమిక్,నల్లగొండ బ్యూరో,** ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాల తో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు .శుక్రవారం ఆమె నకిరేకల్ మండలం తాటికల్, నల్గొండ మండలం అర్జాలబావి ల లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ తాలు ,తరుగు,చెత్త,చెదారం వంటివి లేకుండా పూర్తి నాణ్యతతో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి క్వింటాల్ కు 2389 /- రూపాయల మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరను పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తీసుకొచ్చిన పరిశీలించి తూర్పార బట్టించి, తేమ ,తాలు లేకుండా చూసుకోవాలని, నాణ్యతతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు.జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, తదితరులు ఉన్నారు.

## సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి :

**జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు**



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో:** సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆయన ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతానికి జిల్లాలో 298 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపామని అన్నిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోని సోమవారం లోపు ప్రారంభించాలని,ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి డి ఎస్ ఓ మోహన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ,డి సి ఓ పద్మ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, ఏ పిడి సురేష్, ఏ డి ఎం బెనర్జీ, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## వాహన అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వాడరాదు సీఐ వెంకటయ్య హెచ్చరిక



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో , అక్టోబర్ 10** మోటారు వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వేయడం చట్టరీత్యా నిషేధమని సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

**చట్టానికి విరుద్ధమైన బ్లాక్ ఫిల్మ్‌ల తొలగింపు**

ఈ తనిఖీల్లో బ్లాక్ ఫిల్మ్ అమర్చిన అనేక కార్లను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకుని ఫిల్మ్‌లను తొలగించారని సీఐ తెలిపారు. వాహనాల అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ ఉండడం వలన నేర సంఘటనలు సులభంగా జరగవచ్చని, ప్రజా భద్రత దృష్ట్యా వాటి వినియోగం నిషేధించబడిందని ఆయన పేర్కొన్నారు.

**వాహనదారులు సహకరించాలి - సీఐ విజ్ఞప్తి**

నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ ఫిల్మ్ ఉపయోగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, వాహనదారులు చట్టానికి అనుగుణంగా సహకరించాలని సీఐ వెంకటయ్య కోరారు.తనిఖీల్లో పాల్గొన్న వారు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 13న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుంది

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**డైనమిక్,నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10** ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## గాయత్రి ఫరివార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**డైనమిక్,కొండమల్లేపల్లి, అక్టోబర్ 10** పట్టణ కేంద్రంలోని స్థానిక సాగర్ రోడ్డు లో గల వాసవి మాత ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ, గాయత్రి పరివార్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా హరిద్వార్ శాంతి కుంజ్ నుంచి వచ్చిన శక్తి కలశంకు భక్తులు ఘన స్వాగతం పలికారు అనంతరం నిర్వహించిన గాయత్రి యజ్ఞంలో పాల్గొన్నారు పూజ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ చేశారు కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కర్నాటి శ్రీనివాస్,తేరేటిపల్లి బుచ్చి రాములు, సోమ జగన్ మోహన్, గాయత్రి పరివార్ సభ్యులు చంద్రమౌళి, దాచేపల్లి వెంకటేశ్వర్లు, చిత్రంజన్ రెడ్డి, యాద వరలక్ష్మి, అజిత, దుండిగళ్ళ మాధవి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**డైనమిక్,నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎస్ ఎల్ బి సి కాలని తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్ ఎల్ బి సి కాలనీలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు గోపాల్ పాఠశాల సమయంలో భోజనం కోసం బయటకు వెళ్లడం జరిగింది.అయితే నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వసతి గృహం ఆవరణలోనే భోజనం చేయాలని నియమం ఉన్నప్పటికీ, ఆయన దానిని ఉల్లంఘించారు. దీంతోపాటు, పాఠశాల భవనం,ఆవరణ అపరిశుభ్రమైన స్థితిలో, సరైన నిర్వహణ లేని పరిస్థితులలో ఉండటంతో పాటు, ప్రధాన పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రిన్సిపాల్ విఫలమైనట్లు కలెక్టర్ గుర్తించారు.అంతేకాక కొందరు ఉపాధ్యాయులు సైతం పాఠశాల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు కలెక్టర్ గుర్తించారు. పై లోపాలన్నీ ప్రిన్సిపాల్ విధులలో తీవ్రమైన అలసత్వాన్ని,పర్యవేక్షణ లోపాన్ని ,క్రమశిక్షణారాహిత్యాన్ని సూచిస్తున్నాయని,ఇది ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఒక రెసిడెన్షియల్ సంస్థకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేశారు. షో కాజ్ నోటీస్ కు( 3 )రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని లేదంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.

# పంపిణీకి సిద్ధంగా 199 టిడ్కో ఇళ్లు

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా...

అక్టోబరు 23 లబ్ధిదారులకు స్వాధీనం చేయనున్న అధికారులు.



**డైనమిక్,నరసరావు పేట** నరసరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 199 టిడ్కో ఇళ్లు అన్ని హంగులతో నిర్మాణాలు పూర్తి చేసుకుని లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. అక్టోబరు 23 నాటికి మరిన్ని ఇళ్లను జత చేసి 200కు పైగా ఇళ్లను లబ్ధిదారులకు ఇళ్లు స్వాధీనం చేయనున్నామని తెలిపారు. స్వాధీన పరుచుకున్న ఇళ్లలో ఖచ్చితంగా ఎవరో ఒకరు నివాసం ఉండేలా చూడాలని లబ్ధిదారులను కోరారు. నివాసం లేకపోతే అసాంఘిక కార్యకలాపాలకు కాలనీలు నెలవుగా మారే అవకాశం ఉంటుందన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో కలసి పురపాలక సంఘ పరిధిలోగల టిడ్కో హౌసింగ్ కాలనీ సందర్శించారు. కోర్టు కేసుల్లో పెండింగ్ లో ఉన్న మరో 270 ఇళ్లకు సంబంధించి కూడా త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణాలు మంజూరు అవ్వని 300 మందికి పైగా లబ్ధిదారులకు అన్ని బ్యాంకుల ద్వారా క్యాంపు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేసి మరీ ఇళ్లు స్వాధీనం చేస్తామన్నారు. సేల్ డీడ్ రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో ఉన్న ఇళ్లకు అక్టోబరు 23 నాటికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామన్నారు. నరసరావుపేట టిడ్కో కాలనీ సకల సదుపాయాలతో ఉండటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఇక్కడున్న లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందుతున్న తీరు బాగుందని తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసి ఇప్పటికే నివాసం ఉంటున్న లబ్ధిదారుల స్థానికంగా నివాసం ఉంటున్న లబ్ధిదారుల నుంచి కాలనీలో సదుపాయాల గురించి తెలుసుకున్నారు. కాలనీలో వీధి దీపాలకు సాయంత్రంలోగా మరమ్మతులు చేయిస్తామన్నారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సకల సదుపాయాలతో టిడ్కో కాలనీ తీర్చిదిద్దామని దీనికి కృషి చేసిన ప్రభుత్వ అధికారులకు మరియు సిబ్బందికి అభినందనలు తెలుపుతూ మిగిలిన వారికి కూడా టిడ్కో గృహాల స్వాధీనం సత్వరమే చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, తహసీల్దార్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.


**అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలించిన కలెక్టర్, ఎం ఎల్ ఏ...**

నరసరావుపేట మండలం, ఉప్పలపాడు లో అర్బన్ హౌసింగ్ లేఅవుట్ ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు లు పరిశీలించారు. అర్బన్ కాలనీలో ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.
స్థానికంగా కొందరు రహదారులు బాగాలేదని, కాలనీ మురుగు కాలవలు బాగు చేయించాలని, కొత్త కాలువలు వేయించాలని, పరిష్కరించి, కొత్త విద్యుత్తు లైన్లను వేయించాలని జిల్లా కలెక్టర్ ను, స్థానిక శాసన సభ్యులకు తెలిపారు.స్థానికుల సమస్యలను విన్న జిల్లా కలెక్టర్ వెంటనే తహసిల్దార్ ను, పంచాయతీ వారిని, ఎలక్ట్రికల్ సిబ్బందిని సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

## వలపర్ల సెంటర్లో తెగిపడిన విద్యుత్ వైర్లు.

ఇద్దరు వ్యక్తులకు గాయాలు.తప్పిన పెను ప్రమాదం





**డైనమిక్, ఎపి బ్యూరో** మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో గత సంవత్సర కాలంగా వలపర్ల గ్రామస్తులు భయపడుతున్న దం తా నిజమైంది. గ్రామంలోని ఏ వీధి చూసినా శిథిలమైన విద్యుత్ స్తంభాలు, నేల జారుతున్న విద్యుత్ వైర్లతో ప్రమాదం పొంచి ఉందంటూ స్థానికులు అధికారులకు సంవత్సర కాలంగా ఇస్తున్న అర్జీలు బుట్ట దాకలై వారి నిర్లక్ష్యం గ్రామస్తుల ప్రాణం మీదికి వచ్చింది. వలపర్ల సినిమా హాల్ సెంటర్ లో నిత్యం రద్దీగా ఉండే వైన్స్ షాప్ ఎదురు శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు తెగిపడి ఇద్దరిపై పడటం తో తప్పించుకొని ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. స్థానికంగా తీవ్ర కలకలం రేపిన సంఘటన తాలూకు బాధితులు మరియు ప్రత్యక్ష సాక్షు ల వివరాలు ఇలా ఉన్నాయి. సెంటర్ లోని పలు రకాల దుకాణాలు అప్పుడప్పుడే తెరుస్తూ అప్పటికే వైన్ షాప్ ముందు మందుబాబుల హడావుడితో పాటు హెూటళ్ల ముందు ప్రజల రాకపోకలతో మెయిన్ రోడ్ అంతా హడావిడిగా ఉంది. ఈ క్రమంలో చాలా కాలంగా వేలాడుతూ ఉన్న రెండువిద్యుత్ వైర్లు ఒక్కసారిగా తెగి కింద పడ్డాయి. గమనించిన స్థానికులు ఒక్కసారిగా చెల్లా చెదురుగా భయంతో పరుగులు తీశారు. విద్యుత్ తీగలు తగిలి గ్రామానికి చెందిన పూరిమెట్ల వెంకటేశ్వర్లు, గోలి కృష్ణ ప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. విద్యుత్ వైర్లు తెగి పడిన క్రమంలో ప్యూ జులు పోవటంతో విద్యుత్ ప్రసా రం నిలిచిపోయింది. లైన్ మెన్ కుమార్ ఇతర సిబ్బంది తెగిపడిన విద్యుత్ వైర్లను తాత్కాలికంగా సరి చేశారు. గాయపడిన కృష్ణ ప్రసాద్ ను స్థానిక ప్రైవేటు వైద్యుని వద్ద ప్రథమ చికిత్స చేయించి అనంతరం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండవ బాధితుడు వెంకటేశ్వర్లను బంధువులుమొదట ఇంటికి తరలించగా గుండెల వద్ద నొప్పిగా ఉందని బాధితుడు చెప్పడం తో సాయంత్రం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా విద్యుత్ శాఖ ఏ.డి.ఈ మరియు ఏ.ఈ కార్యాలయాలలో పలుమార్లు శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు, నేల వాలుతున్న వైర్లు గురించి విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనుషుల ప్రాణాల మీదికి వస్తే కానీ సమస్యల తీవ్రత తెలియదా అని ప్రశ్నిస్తున్నారు.

## పాలదర్శక పాలనకు సమాచార సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం

**ఇన్చార్జి డిఆర్ఓ ,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి**




**డైనమిక్, నల్లగొండ బ్యూరో** సమాచార హక్కు చట్టం పాశు పతాస్త్రం అని ఇన్చార్జి డిఆర్ఓ ,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి అన్నారు.ఈ నెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలు భాగంగా శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించిన సమాచార హక్కు చట్టం వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగాలలో బాధ్యతను, పారదర్శకత్వం పెంచేందుకు సమాచార హక్కు చట్టం బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పౌరులు వారికి అవసరమైన సమాచారాన్ని 30 రోజుల్లో సమాచార హక్కు చట్టం కింద పొందవచ్చు అని తెలిపారు. జిల్లాలోని అధికారులు అందరూ సమాచార చట్టం నియమ నిబంధనల ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని ఇచ్చి పౌరులకు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా , తహసిల్దార్లు, సమాచార హక్కు చట్టం సంస్థలు ,తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ సహకారంతో 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ...

స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న మంత్రి నారా లోకేష్

శిక్షణ పొందిన "72"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ...

కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు...





**డైనమిక్, ఏపీ బ్యూరో** మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 72వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందజేశారు. మంత్రి నారా లోకేష్ లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా తమ కుటుంబ జీవనోపాదులను పెంచుకోవాలన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలను బ్యాంకు లింకేజీ, రుణాలు, మహిళల పేరిట ఇల్లు, తల్లికి వందనం వంటి వాటిని అమలు చేస్తూ మహిళలకు మరింత ప్రాధాన్యం ఇస్తున్నది కేవలం కూటమి ప్రభుత్వం మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, తాడేపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కోసం ఎంఎస్ఎస్పీ పరికరాలు అందుబాటులోకి




**డైనమిక్ సూర్యాపేట బ్యూరో, అక్టోబర్ 10** సూర్యాపేట మార్కెట్ యార్డు పరిధిలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కోసం అవసరమైన ఎంఎస్ఎస్పీ పరికరాలు అందుబాటులో ఉన్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి తెలిపారు. టర్బాలిన్స్, పాడి క్లీనర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, మాయిశ్చర్ మీటర్లు వంటి పరికరాలు ఇప్పటికే మార్కెట్ యార్డులో సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సూర్యాపేట, మోతె, ఆత్మకూరు(ఎస్), చివ్వెంల, పెన్‌పహాడ్ మండల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తక్షణమే హాజరై పరికరాలు స్వీకరించాల్సిందిగా చైర్మన్ కోరారు.రైతులకు సకాలంలో సౌకర్యాలు అందించేందుకు ఈ పరికరాలు వినియోగించుకోవాలని వేణరెడ్డి సూచించారు.

## బ్లాక్ బెర్రీ పొగాకు సాగు పూర్తిగా నిషేధం

**ప్రభుత్వ నిర్ణయాన్ని రైతులు తప్పనిసరిగా పాటించాలి : ఎంఏఓ పోట్ల నరసింహారావు**



**డైనమిక్, కారంపూడి** కారంపూడి మండల పరిధిలోని రైతులు ఇకపై బ్లాక్ బెర్రీ పొగాకు సాగు చేయకూడదని, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని మండల వ్యవసాయ శాఖ అధికారి పోట్ల నరసింహారావు తెలిపారు.ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి బ్లాక్ బెర్రీ పొగాకు సాగును రాష్ట్ర వ్యాప్తంగా నూరు శాతం నిషేధించేందుకు ప్రభుత్వం జీఓ విడుదల చేసిందని చెప్పారు. ఈ మేరకు జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బ్లాక్ బెర్రీ పొగాకు నారు, నర్సరీల పెంపకంపై కూడా నిషేధం అమల్లో ఉందని నరసింహారావు హెచ్చరించారు.వైట్ బర్గ్ ప్రాంతాల్లో పొగాకు సాగు చేయదలచిన రైతులు తప్పనిసరిగా అధికారిక సంస్థల నుండి అగ్రిమెంట్ బాండ్ పొందాల్సి ఉంటుందని తెలిపారు. రాబోయే రబి సీజన్‌లో మొక్కజొన్న, పెసర, మినుములు లేదా చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ సమావేశంలో తహసిల్దార్ వెంకటేష్ నాయక్, మండల అధికారులు, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీ4పై చైతన్యం తీసుకురావాలి...

దేశానికే పీ4 కార్యక్రమం ఆదర్శం...

క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించండి...

శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి...

పీ4, శానిటేషన్ అధికారులతో సమావేశమైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్



**డైనమిక్,గుంటూరు** పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఇది సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శుక్రవారం పీ4 అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సమాజంలోని ధనికులు, పేద కుటుంబాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు ఇది గొప్ప కార్యక్రమమని తెలిపారు. పీ4 ద్వారా 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా పేదరిక రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. దీనికనుగుణంగా అధికారులు ఈ పథకం గురించి క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎంత మంది బంగారు కుటుంబాలను గుర్తించారు ? ఎంత మంది మార్గదర్శకులకు నమోదు చేశారో అడిగి తెలుసుకున్నారు. మార్గదర్శకులకు బంగారు కుటుంబాలకు మ్యాప్ చేయాలని సూచించారు. పీ4 కుటుంబాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

**శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ అవసరం**

స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందితో ఎమ్మెల్యే నసీర్ సమావేశమయ్యారు. గుంటూరు నగరంలో శానిటేషన్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మైక్రో ప్యాకెట్ల వారీగా శానిటేషన్ పై పర్యవేక్షణ ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నందున మురుగు కాలువల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రతి ప్రాంతంలో తడి, చెత్త పొడి చెత్త కలెక్షన్ పక్కాగా ఉండాలని సూచించారు. మురుగు, చెత్త నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, తద్వారా వ్యాధులు ప్రబలుతాయని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని తెలిపారు.

## కారంపూడి ఎంపీపీ మేకల శారదపై అవిశ్వాసం పూర్వవాయు!

**ఈ నెల 22న ప్రత్యేక సమావేశం నిర్వహించాలంటూ ఆర్డీవో ఆదేశాలు**

**అవిశ్వాస తీర్మానం కోసం ఎంపీటీసీల లేఖ సమర్పణ**



**డైనమిక్ ,కారంపూడి** కారంపూడి మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల శారద పై అవిశ్వాస తీర్మానం చేయాలని మండలంలోని ఎంపీటీసీలు నిర్ణయానికి వచ్చారు. ఇటీవల వారు సంతకాలతో కూడిన లేఖను కారంపూడి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) కు అందజేశారు. ఎంపీటీసీలు అధ్యక్షురాలి పనితీరు, నిర్ణయాల్లో పారదర్శకత లేమి, సభ్యులతో సమన్వయం లేకపోవడం వంటి అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం.

**ఆర్డీవో నుండి ఎంపీడీఓ గంటా శ్రీనివాస్ రెడ్డి కి ఆదేశాలు**

సభ్యుల వినతి మేరకు ఆర్డీవో లేఖను పరిశీలించి, చట్టపరమైన ప్రక్రియల ప్రకారం అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలంటూ ఎంపీడీఓ గంట శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఈ నెల 22వ తేదీన ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో తీర్మానం ఆమోదం పొందితే, మండల రాజకీయ సమీకరణాల్లో పెద్ద మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది.

**మండల రాజకీయాల్లో ఉత్కంఠ వాతావరణం**

అవిశ్వాస లేఖ సమర్పణతోనే కారంపూడి మండల రాజకీయాల్లో ఉత్కంఠ పెరిగింది. ఎంపీటీసీల విభాగాలు రెండు వర్గాలుగా విడిపోయాయి. ఒక వర్గం మేకల శారదకు వ్యతిరేకంగా నిలుస్తుండగా, మరొక వర్గం మాత్రం ఆమెకు మద్దతుగా బలపరుస్తోంది. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం రోజు తీవ్రమైన రాజకీయ తాకిడి చోటు చేసుకునే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**22న ఫలితం నిర్ధారణ**

ఈ నెల 22న జరిగే ప్రత్యేక సమావేశం కారంపూడి మండల రాజకీయ దిశను నిర్ణయించనుంది. అవిశ్వాస తీర్మానం ఆమోదమైతే మండల పరిషత్‌కు కొత్త అధ్యక్షుడు వచ్చే అవకాశం ఉండగా, విఫలమైతే మేకల శారద బలం మరింత పటిష్టమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎంపీడీఓ గంటా శ్రీనివాస్ రెడ్డి నీ డైనమిక్ రిపోర్టర్ వివరణ కోరగా మండలంలో నీ ఎంపీటీసీల కు నోటీసులు ఇచ్చినాము 22 వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మంగళగిరి అభివృద్ధిలో మరో మైలు రాయి...

నారా లోకేష్ నియోజకవర్గానికి కేంద్రం నుంచి రూ.112 కోట్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ ఆమోదం

మంగళగిరి - కృష్ణ కెనాల్ మధ్య బ్రిడ్జి మంజూరు...



**డైనమిక్, ఎపి బ్యూరో** విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇటీవల ఆయన ఢిల్లీ పర్యటనల సమయంలో కేంద్ర మంత్రులు, అధికారులను వరుసగా కలుస్తుండగా, ఇప్పుడు ఆయన నియోజకవర్గమైన మంగళగిరికు కేంద్రం పెద్ద బహుమతినే ప్రకటించింది. రైల్వే శాఖ తాజాగా మంగళగిరికి చెందిన ఒక ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టుకు ఆమోద ముద్ర వేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిన ప్రకారం, మంగళగిరి%-%కృష్ణ కెనాల్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న ఈ 13 ఎక్స్‌టెన్షన్ రోడ్ వద్ద రూ.112 కోట్ల అంచనా వ్యయంతో ఆరు లైన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ బి.) నిర్మాణాన్ని ఆమోదించింది. ఈ ప్రతిపాదిత బ్రిడ్జ్ అమరావతి రాజధాని ప్రాంతాన్ని జాతీయ రహదారి-16 తో నేరుగా అనుసంధానించబోతోంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని రైల్వే శాఖే భరించనున్నట్లు అధికారికంగా స్పష్టం చేసింది. ఈ 13 ప్రాంతం వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన ప్రదేశం కావడంతో పాటు, ఇది అమరావతి రాజధాని రోడ్డు కనెక్టివిటీకి కీలక కేంద్రంగా ఉంటుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ చెన్నై%-%హౌరా రైల్వే మార్గంలో భాగం కావడంతో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుంది. మొదట్లో నాలుగు లైన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ప్రతిపాదించబడినా, అమరావతి భవిష్యత్తు రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆరు లైన్ల బ్రిడ్జ్ ప్రతిపాదనను సమర్పించగా, కేంద్రం దానిని ఆమోదించింది. ప్రాజెక్టు టెండర్ దశకు వెళ్లే ముందు డిజైన్ ఆమోదం, సాధారణ డ్రాయింగ్‌లు వంటి ప్రాథమిక ప్రక్రియలు త్వరలో పూర్తవుతాయని రైల్వే శాఖ తెలిపింది. ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే, అమరావతి నగరానికి వెళ్తున్న వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, అలాగే రోడ్డు, రైలు ప్రయాణికుల భద్రతకు, ట్రాఫిక్ తగ్గింపుకు ఇది ఎంతో తోడ్పడనుంది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే మంగళగిరి అభివృద్ధికి కొత్త సొబగులు నింపి, అమరావతి రాజధాని పరిసర ప్రాంతాల రవాణా వ్యవస్థలో కీలక మైలురాయిగా నిలిచిపోతుంది.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రైన్ కోట్లు, స్వెటర్ల పంపిణీ

**రావులపల్లి ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం**



**డైనమిక్,నేరేడుచర్ల** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రావులపల్లి ప్రసాద్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని 108 అత్యవసర సేవల సిబ్బందికి రైన్ కోట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు లయన్ కీత కనకయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా చైర్‌పర్సన్లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ৷ “108 సిబ్బంది ప్రాణాపాయంలో ఉన్న రోగులకు సేవలందిస్తూ అనేక కుటుంబాలకు కొత్త జీవం ఇస్తున్నారు. వారి సేవ అమూల్యం, సమాజానికి ఆదర్శప్రాయమైనది” అని పేర్కొన్నారు.క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్, కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వాధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, రామస్వామి, కందిబండ శ్రీనివాసరావు, సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి, షావయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు...

**మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి సుబ్బానాయుడుని చూసిన మంత్రి లోకేష్...**



**డైనమిక్, ఏపీ బ్యూరో** తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడును మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చూశారు. గురువారం నాడు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన కార్పోరేషన్ ఛైర్మన్ ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గతరాత్రి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లోకేష్ శుక్రవారం రాత్రి మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి సుబ్బానాయుడు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కూటమి పాలనలో కొలువుల జాతర

**టీడీపీ హయాంలో ఉపాధ్యాయ నియామకాల రికార్డు: నాదెండ్ల బ్రహ్మం**




**డైనమిక్, ఏపీ బ్యూరో** విద్యారంగం దేశ భవిష్యత్తుకు పునాది

తెలుగుదేశం పార్టీ విద్యారంగాన్ని రాష్ట్ర భవిష్యత్తుకు పునాదిగా భావిస్తుందని, టీడీపీ పాలనలో ఉపాధ్యాయ నియామకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం తెలిపారు.విజయవాడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 1,96,000 మంది ఉపాధ్యాయులు టీడీపీ హయాంలోనే ఉద్యోగాలు పొందారని ఆయన పేర్కొన్నారు.

**డీఎస్సీపై తొలి సంతకం ৷ చరిత్ర సృష్టించిన లోకేష్**

వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు రెండు లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని నాదెండ్ల బ్రహ్మం విమర్శించారు. దీనికి విరుద్ధంగా నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం డీఎస్సీపై చేసి కేవలం 150 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం చరిత్రాత్మక ఘనతగా నిలిచిందని తెలిపారు.

**ఉపాధ్యాయ నియామకాలతోపాటు సంస్కరణలు**

లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులు, 90 ఎస్టీ యువత ఉపాధ్యాయ నియామకాలు, 700 కోయ భారతీ టీచర్ పోస్టులు, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3,619 కాంట్రాక్ట్ లెక్చరర్ల పునరుద్ధరణ వంటి సంస్కరణలు అమలు చేశారని నాదెండ్ల బ్రహ్మం వివరించారు.

**వైఎస్సార్‌సీపీ పాలనలో అవమానం %-% టీడీపీ హయాంలో గౌరవం**

వైఎస్సార్‌సీపీ పాలనలో ఉపాధ్యాయులను బాత్రూములు కడిగించడం, వైన్ షాపుల వద్ద విధులు పెట్టించడం వంటి అవమానకర పరిస్థితులు ఎదుర్కొనాల్సి వచ్చిందని నాదెండ్ల బ్రహ్మం ఆరోపించారు. కానీ ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల గౌరవం పెరిగిందని, తల్లికి వందనం వంటి పథకాలతో వారికి మనోధైర్యం కల్పించారని తెలిపారు.

**ప్రతి ఏడాది డీఎస్సీ %-% నిరుద్యోగులకు భరోసా**

వచ్చే మార్చిలో మరో డీఎస్సీ, టెట్ నిర్వహణకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, ప్రతి ఏడాది డీఎస్సీ ప్రకటిస్తామన్న లోకేష్ హామీని నిలబెట్టుకుంటున్నారని నాదెండ్ల బ్రహ్మం వెల్లడించారు.విద్యా రంగ సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం, ఉత్తీర్ణత శాతం రెండూ గణనీయంగా పెరిగాయని తెలిపారు.

**యువత ఉపాధి కోసం పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి**

ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు లోకేష్ పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించారని ఆయన చెప్పారు.
దేశ విదేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.

**హామీలు నెరవేర్చుతున్న నాయకత్వం**

లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ రాష్ట్ర భవిష్యత్తుపై దృష్టి సారిస్తున్నారని, చేతల్లో చూపించే నాయకుడిగా నిలుస్తున్నారని నాదెండ్ల బ్రహ్మం అభిప్రాయపడ్డారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ :** మనం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు.మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ రోజుల్లో చాలామంది అధిక బరువు తో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, తీపి వినియోగించడమేనని పేర్కొన్నారు.తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే వండే, విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని30 ఏళ్లు దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారుల కు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఆకట్టుకున్న హెచ్ఎం పాట:కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో అగ్గిరాజేసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు

**అలకబూనిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీలో అగ్గిరాజేశాయి. ఉప ఎన్నికలో పోటీ చేయాలని భావించిన నేతలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. టికెట్ ఆశించి భంగపడిన మాజీ ఎంపీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అలకబూనారు. ఆయనను బుజ్జగించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా అంజన్ కుమార్‌తో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనను సంప్రదించకుండా అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. 40 ఏండ్లుగా పార్టీలో ఉన్నానని, తనను తీవ్రంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాత్రమే లోకల్, నాన్ లోకల్ సమస్య ఎందుకు వచ్చిందని వారిని ప్రశ్నించారు. గతంలో ఒకాయన కామారెడ్డిలో, మల్కాజ్ గిరిలో పోటీ చేసినప్పుడు ఇది గుర్తుకు రాలేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వారిని నిలదీశారు. కష్టకాలంలోనూ కాంగ్రెస్‌లో ఉన్నానని, పార్టీ కోసం పని చేశానని మండిపడ్డారు. తనకు టికెట్ రాకుండా చేసింది ఎవరో త్వరలో చెబుతానని అన్నారు. కనీసం జూబ్లీహిల్స్ కమిటీలో కూడా తనను తీసుకోలేదని వాపోయారు. వాళ్లు తమను తొక్కుకుంటూ పోతే, తాము ఎక్కుకుంటూ పోతామని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌నని, ఎక్కడైనా పోటీ చేయవచ్చన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని ఎంపిక చేసేటప్పుడు కనీసం నన్ను సంప్రదించారా అని వారిని నిలదీశారు. కార్యకర్తలతో భేటీ తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు.

## టెక్నాలజీతో దేవినేని, చంద్రబాబు ఫేక్ వీడియో కాల్స్

**ఖమ్మం :** ఏఐ సాంకేతికతతో ఇప్పుడు మోసగాళ్లు కూడా కొత్త పంథాలో అడుగులు వేస్తున్నారు. తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు, టీడీపీ నేత దేవినేని ఉమ పేర్లు, ఫేస్‌లు వాడుతూ చేసిన ఘరానా మోసం అందుకు నిదర్శనం. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో చోటుచేసుకున్న ఈ ఘటన తెలంగాణ టీడీపీ వర్గాలను ఒక్కసారిగా షాక్‌కు గురి చేసింది. వివరాల్లోకి వెళితే.. కొద్ది రోజుల క్రితం కొందరు టీడీపీ నాయకులకు ఒక వ్యక్తి దేవినేని ఉమ పీఏ పేరుతో ఫోన్ చేశాడు. ‘సార్ వీడియో కాల్ చేస్తారు’ అంటూ వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చాడు.కొద్ది సేపటికే దేవినేని ఉమ ముఖంతో పోలిన వ్యక్తి వీడియో కాల్ చేశాడు. ఆయన టీడీపీ కార్యకర్తల పిల్లల చదువుకి సహాయం చేస్తున్నానని, దానికోసం మూడు ఫోన్ పే నంబర్లకు కొంత మొత్తాన్ని పంపించాలని కోరాడు. ఆయన మాటలు, ముఖం, నడవడికలో ఏ మాత్రం మార్పులు లేకపోవడంతో.. నిజమని నమ్మిన స్థానిక టీడీపీ నాయకుడు వెంటనే రూ. 35,000 పంపించారు.ఇంతటితో మోసం ఆగలేదు. రెండు రోజులకే అదే వ్యక్తి మళ్లీ ఫోన్ చేసి.. “స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ విషయంలో మాట్లాడతాను? కాసేపట్లో చంద్రబాబు సార్ వీడియో కాల్ చేస్తారు” అని చెప్పాడు. చెప్పినట్లుగానే కొద్ది నిమిషాల తరువాత చంద్రబాబు ముఖంతో సరిగ్గా పోలిన వ్యక్తి వీడియో కాల్ చేయడంతో, నిజంగానే అధినేత మాట్లాడతున్నారని నమ్మేశారు. ఆ ఫోన్ కాల్ తర్వాత కొందరు టీడీపీ నాయకులు విజయవాడకు వెళ్లి, టికెట్ కోసం చంద్రబాబును కలిసే ప్రయత్నం చేశారు. కానీ అక్కడికి వెళ్లిన తర్వాతే అసలు విషయం అర్థమైంది. ఇవన్నీ ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో కాల్స్ అని.ఇప్పటికే మొత్తం 18 మంది తెలంగాణ టీడీపీ నాయకులు ఈ మోసానికి బలి అయినట్టు తెలుస్తోంది. దర్యాప్తులో ఆ వీడియో కాల్‌ల వెనుక ఉన్న వ్యక్తి ఏలూరు ప్రాంతానికి చెందిన యువకుడని పోలీసులు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో, ఏఐ ఆధారిత మోసాలపై మళ్లీ ఆందోళన మొదలైంది. ఇప్పటికే సైబర్ నేరశాఖ అధికారులు ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోల మోసాలకు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏఐ యుగంలో మోసగాళ్లు కూడా తెలివిగా మారారు. కాబట్టి ప్రతి వీడియో కాల్, ప్రతి సందేశం వెనుక నిజానిజాలు తెలుసుకోవడం తప్పనిసరి.

## ఫిలిప్పీన్స్ లోని 7.4 తీవ్రతతో భూకంపం

**హైదరాబాద్ :** ఫిలిప్పీన్స్ లోని మిండావో ప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం తరువాత అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని కూడా తెలిపారు. యూరోపియన్-మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ (ఇఓూఅ) ప్రకారం, భూకంపం లోతు 62 కిలోమీటర్లు (38.53 మైళ్ళు). స్థానిక అధికారులు తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. అత్యవసర సేవలకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ప్రభుత్వ సూచనలను పాటించాలని పౌరులను కోరారు.ప్రకారం, తొలి సునామీ అలలు అక్టోబర్ 10, 2025 ఉదయం 09:43:54 నుండి 11:43:54 (ఖూ) మధ్య రావచ్చు ఈ అలలు చాలా గంటల పాటు కొనసాగవచ్చు.

## వినుకొండ నియోజకవర్గం లో అటవీ భూములు కాజేసిన వారికి జైలు జరిమానా...!

అడవి శాఖ భూములను తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కాజేసిన నలుగురు వ్యక్తులకు జైలు శిక్ష మరియు జరిమానా




**డైనమిక్ ,వినుకొండ** 2013 వ సంవత్సరంలో అప్పటి ఎమ్మార్వో నిర్మలాదేవి విఆర్ఓ ఏ వెంకటేశ్వర్లు సహకారం తో అప్పటి వినుకొండలో జర్నలిస్ట్ గా ఉన్న దారా మల్లికార్జునరావు అతని భార్య వెంకట శేషమ్మ మరియు ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు కలిసి వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామ పరిధిలోని ఫారెస్ట్ భూములు సర్వేనెంబర్ 329 /3లో తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పట్టాదారు పాస్ బుక్స్ పుస్తకాలు పుట్టించి బ్యాంకులలో లోన్లు పొందారు వీరిపై వినుకొండ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ గంటెపోగు స్టీఫెన్ బాబు అప్పటి నర్సారావుపేట ఆర్డీవో పి. అరుణబాబు కి పిర్యాదు చేయగా రెవిన్యూ అధికారులతో విచారణ జరిపించి వాస్తవాలు గుర్తించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అప్పటి బొల్లాపల్లి పోలీస్ స్టేషన్ యస్ ఐ మన్మథరావు కేసు నమోదు చేయగా యస్ ఐ పి నారాయణ స్వామి కేసు విచారణ పూర్తి చేసి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు సదరు కేసులో సాక్షుల విచారణ అనంతరం న్యాయమూర్తి ఆర్.ఆశీర్వాదం పాల్ ముద్దాయిలు పైన నేరం రుజువుకావడం తో నలుగురు వ్యక్తులకు 3 సంవత్సరం లు సాధారణ జైలు శిక్ష మరియు ఒక లక్ష ముఫై వేలు జరిమానా విధించారు. పల్నాడు జిల్లా కలెక్టరు, ఆర్ డి ఓ నరసరావుపేట మరియు బొల్లాపల్లి మండల తహసిల్దార్ గారికి పట్టాదారు పాస్ పుస్తకములు/ భూమి యాజమాన్య హక్కు పత్రములు కూడా రద్దు చేయుటకు చర్యలను తీసుకోవలసిందిగా ఆదేశాలను తీర్పులో న్యాయమూర్తి.ఆశీర్వాదం పాల్ పొందుపరచినారు.ఈ కేసు నందు ప్రాసిక్యూషన్ తరుపున దండే వెంకటేశ్వర్లు వాదనలు వినిపించగా, ఈ కేసులో బొల్లాపల్లి యస్ ఐ ఏ బాలకృష్ణ, కోర్టు కానిస్టేబుల్ కె రాంబాబు లు వారి సహకారం అందించారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి - ఎస్పి






**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లా కేంద్రంలో పొట్టిశ్రీరాములు సెంటర్, రాఘవ ప్లాజా, వాణిజ్జ భవన్ సెంటర్స్ నందు ట్రాఫిక్ నియంత్రణ, రోడ్లపై దుకాణాల వ్యాపారాలను జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహించే వారిని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా వ్యాపారాలు సర్దుబాటు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వ్యాపారులు ఎవరు కూడా రోడ్డు అని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు.ట్రాఫిక్ సమస్యలను నివారించడం కోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా కృషి చేస్తుందని ప్రజలు దీనికి సహకరించాలని ఎస్పీ కోరారు. అడ్డగోలుగా ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వాహనాలు నిలపవద్దు అని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ సంబంధించి ట్రాఫిక్ పోలీసులకు ఎస్పి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సిబ్బంది ఉన్నారు

## ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తాం : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపి వేసినందున ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో సమర్పించవచ్చుని ఆయన స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

## మాదిగల ఆత్మగౌరవ పోరాటాల దిక్సూచి మందకృష్ణ మాదిగ అన్న



**డైనమిక్, సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్, జమ్మిగడ్డలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సంయుక్త సమావేశం ఘనంగా జరిగింది.

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి నిరసన**

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్%-%ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా అధ్యక్షుడు యాతాకల రాజన్న మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ৷ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దీని వెనుకున్న శక్తులను బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటింపు

దీనిని నిరసిస్తూ జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.
అక్టోబర్ 13న సూర్యాపేట కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం
అక్టోబర్ 17న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన
అక్టోబర్ 22న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీనియర్ నాయకుల భాగస్వామ్యం

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎంఎస్పీ జిల్లా ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చింత సతీష్ మాదిగ, ఇంజమూరి మల్లయ్య మాదిగ, ఎడవెల్లి చంద్రయ్య మాదిగ, మారపంగు రామాంజి, చెరుకుపల్లి సతీష్ మాదిగ, మిరియాల చిన్ని మాదిగ, మొండికత్తి మనోజ్ కుమార్, గోపీచంద్ మాదిగ, బచ్చలకూరి వెంకన్న, గంగాధారి లక్ష్మీకాంత్, కుక్కల కృష్ణ, ఆకారపు కొండలు, బైరపంగు విజయ్, నరాల రాజు మాదిగ, బొర్ర సునీల్, పుల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.